క్లుప్తంగా

నేడు చెన్నంపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం

వరికుంటపాడు: మండలంలోని తూర్పుబోయ మడుగుల సచివాలయ పరిధిలోని తూర్పుచెన్నంపల్లిలో శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ఉదయగిరి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తారని ఎంపీడీఓ విజయభాస్కర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు హాజరుకావాలన్నారు.

ఆర్డీఓ ఆకస్మిక తనిఖీ



సర్వే పరిశీలిస్తున్న ఆర్డీఓ శీనానాయక్

అల్లూరు: బీఎల్‌ఓలు నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా పరిశీలన ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఆర్డీఓ శీనానాయక్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక పంచాయతీలో బీఎల్‌ఓలు చేపడుతున్న ఓటర్ లిస్ట్ నమోదు, మార్పులు చేర్పులు, మృతులు, మైగ్రేషన్ తదితరుల పరిశీలన చేపడుతున్నారు. ఆర్డీఓ మాట్లాడుతూ పక్కాగా పరిశీలన చేపట్టాలని, విమర్శలకు తావు లేకుండా త్వరతగతిన పూర్తి చేయాలన్నారు. ఏదైనా తప్పులు జరిగితే దానికి పూర్తి బాధ్యులు బీఎల్‌ఓలే వహించాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ చంద్రశేఖర్, కమిషనర్ ఫణికుమార్, పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్ ఉన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వంపై సమీక్ష

చేజర్ల(సోమశిల): ఈ నెల 15, 16 తేదీల్లో అనంతసాగరం మండలంలోని చిలకలమర్రి సచివాలయ పరిధిలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి నిర్వహించనున్న గడప గడపకు మన ప్రభుత్వంపై శుక్రవారం ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ ఎంపీడీఓ మధుసూదనరావుతో కలిసి సమీక్ష నిర్వహించారు. ముందుగా సచివాలయం పరిధిలో వలంటీర్ల ద్వారా స్థానికంగా ఉన్న సమస్యలపై నివేదిక సిద్ధం చేయాలన్నారు. లబ్ధిదారులకు అందించిన లబ్ధి వివరాలను కూడా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో వలంటీర్లు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

ట్రైనీ కలెక్టర్ విచారణ



భూములను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ సంజనాసింహో

సంగం: మండలం సిద్ధీపురం, వీర్లగుడిపాడు గ్రామాల్లో శుక్రవారం ట్రైనీ కలెక్టర్ సంజనా సింహా తహసీల్దారు నాగరాజు పర్యటించారు. ఆయా గ్రామాల్లో భూ వివాదాలు, స్పందన అర్జీల విషయమై క్షేత్రస్థాయి పరిశీలన చేసి భూములను సర్వే చేయించారు. ఆధారాలు అన్ని పరిశీలించి త్వరలో సమస్య పరిష్కార చేసేందుకు చర్యలు తీసుకుంటామని లబ్ధిదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఓలు, సర్వేయర్ తదితరులు ఉన్నారు.

తిమ్మారెడ్డిపల్లి 5వ వార్డు మెంబరు రాజీనామా

వరికుంటపాడు: మండలంలోని తిమ్మారెడ్డిపల్లి పంచాయతీ 5వ వార్డు మెంబర్‌గా పనిచేస్తున్న షేక్ రసూల్‌బీ తన వార్డు మెంబరు పదవికి రాజీనామా చేస్తూ పత్రాన్ని శుక్రవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో ఎంపీడీఓ విజయభాస్కరరావుకు అందజేశారు. కొన్ని అనారోగ్య సమస్యల కారణంగా పదవికి రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. తన రాజీనామాను ఆమోదించాలని ఎంపీడీఓను కోరారు.

పతీతమ్మ తల్లికి పొంగళ్లు

దుత్తలూరు: దుత్తలూరు గ్రామదేవత పతీతమ్మ తల్లికి శుక్రవారం భక్తులు ఘనంగా పొంగళ్లు నిర్వహించారు. ముందుగా ప్రత్యేకంగా అలంకరించిన గంపల్లో పొంగళ్ల సామగ్రి ఉంచుకుని డప్పు వాయిద్యాల నడుమ దేవస్థానం వద్ద మహిళలు భారీ సంఖ్యలో చేరుకున్నారు. పొంగళ్లు పొంగించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని వేడుకున్నారు.

కలుగోళమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

కావలి: పట్టణంలోని కలుగోళమ్మ శాంభవి హుండీని ఆలయ కమిటీ సభ్యులు, దేవదాయశాఖ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం లెక్కింపు చేశారు. నాలుగేళ్ల అమ్మ వారికి భక్తులు హుండీలో సమర్పించిన కానుకలు రూ.8,35,537 నగదు రూపంలో ఉన్నట్లుగా నిర్ధారించారు. ఈ నగదు బ్యాంక్ ఖాతాలో జమ చేస్తామని ఆలయ కమిటీ సభ్యులు చెప్పారు.

బోధనోపకరణాలతో బోధన

ఉదయగిరి: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధనోపకరణాలతో విద్యాబోధన చేయాలని ఎంఈఓ-2 తోట శ్రీనివాసులు అన్నారు. ఆయన శుక్రవారం మండలంలోని సర్వరాబాదు ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. 3, 4 తరగతి విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు పరిశీలించారు.

సంక్షేమ పథకాల విప్లవ సారథి సీఎం జగనన్న



లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: రాష్ట్రంలో పేదలు సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాల విప్లవాన్ని సృష్టించి, వాటిని పకడ్బందీగా అమలు చేస్తూ సంక్షేమ పథకాల విప్లవ సారథిగా దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. కావలి పట్టణంలోని 25వ వార్డులో ప్రగతినగర్‌లో శుక్రవారం ఎమ్మెల్యే 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి గడిచిన నాలుగేళ్ల కాలంలో ప్రభుత్వం అమలు చేసి, అందించిన సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కుటుంబంలో గర్భిణి నుంచి బాలింతలు, చిన్నారులు, విద్యార్థులు, వరకు, వివిధ వృత్తుల్లో ఉండే వారికి, ఇంటి పట్టున ఉండే వృద్ధులకు, వివిధ ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి, పేదలను ఎన్ని రకాలుగా ప్రభుత్వం ద్వారా ఆదుకోవచ్చునో అన్ని రకాలుగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అండగా ఉంటుందని వివరించారు. ప్రధానంగా ప్రజలు ముఖ్యంగా పేదలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే తరతరాల సంస్కృతిని జగనన్న రూపుమాపి, ఇంటి గడప వద్దకే వార్డు /గ్రామ సచివాలయాలు, వలంటీర్ల ద్వారా ప్రభుత్వ సేవలు అందించే మహత్తరమైన పరిపాలనను అందిస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకిచ్చిన మాట నెరవేర్చడమే లక్ష్యంగా నాలుగేళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన కొనసాగుతోందని, ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన హామీల్లో 98.5 శాతం నెరవేర్చడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారన్నారు. కులం, మతం, ప్రాంతం, వర్గంతో పాటు చివరికి ఎవరికి ఓటు వేశారన్నది కూడా చూడకుండా సుపరిపాలన అందించారని, చెప్పిన మాట మేరకు సంక్షేమాభివృద్ధి పథకాల అమలు కొనసాగిస్తున్నారని వెల్లడించారు. పేదరికం నుంచి కుటుంబాలను పైకి తీసుకురావడమే లక్ష్యంగా మేనిఫెస్టోలో చెప్పని పథకాలను సైతం అమలు చేశారన్నారు. కోవిడ్ సంక్షోభం, ఆర్థిక కష్టాలను అధిగమించి మరీ పథకాలు అమలు చేసి విశ్వసనీయతకు మారుపేరుగా పాలన సాగుతోందన్నారు. గతంలో ఎమ్మెల్యేలు ఎన్నికలప్పుడే ప్రజలకు కనిపించి మళ్లీ ఓట్లు అడిగేవారన్నారు. కానీ తమ ప్రభుత్వ పాలనలో ప్రతి రోజు ఎమ్మెల్యేలు ప్రజల్లో ఉంటున్నారని గుర్తు చేశారు. మరో పక్క వ్యవసాయం, విద్య, వైద్య రంగాల్లో పరిపాలనలో సంస్కరణల ద్వారా విప్లవాత్మక మార్పులు తెచ్చారని, గ్రామ, వార్డు స్థాయికి పరిపాలనను, పథకాలను, పౌర సేవలను పారదర్శకంగా తీసుకెళ్లారన్నారు. తద్వారా గ్రామాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఈ కిరణ్, వైఎస్సార్‌సీపీ నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ, జనిగర్ల మహేంద్రయాదవ్, నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, నెల్లూరు సీతారావమ్మ, కుందుర్తి శ్రీనివాసులు, పందిటి కామరాజు, గంధం ప్రసన్నాంజనేయులు, కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, పానుగోటి అనురాధ, ఈతముక్కల చంద్రశేఖర్‌రెడ్డి, కుందుర్తి కామయ్య, వేమిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, గుర్రం వెంకటేశ్వర్లు, పెనుమల్లి అశోక్, అమరా వేదగిరి, చేవూరు పద్మ, షేక్ నాయబ్ రసూల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన



మర్రిగుంటలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్లను అందిస్తున్న రాజారెడ్డి, నాయకులు

- ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి

కొండాపురం: రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి వారి కుటుంబాలను ఆదుకోవడమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతుందని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి అన్నారు. శుక్రవారం మర్రిగుంట పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. రాజారెడ్డికి వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజలు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఆయన స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరిందో వారికి తెలియజేస్తూ సంక్షేమ పథకాల బుక్‌లెట్లను అందించారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మీ కుటుంబానికి మేలు జరిగిందని మీరు భావిస్తే.. మళ్లీ ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. రాజారెడ్డి మాట్లాడుతూ కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా అవినీతి రహిత పాలన అందిస్తున్నారని గుర్తు చేశారు. అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, వైఎస్సార్ ఆసరా, సున్నా వడ్డీ తదితర ప్రజా ఉపయోగకరమైన పథకాలు నిష్పక్షపాతంగా అందిస్తూ ఆర్థిక భరోసా కల్పిస్తున్న విషయం మీకు తెలుసన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో సీఎం జగన్ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాడన్నారు. ప్రతి ఒక్కరికీ మేలు చేయాలనే సంకల్పంతో జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన చేస్తుంటే రాష్ట్రంలో ప్రతిపక్షాలు నీచమైన రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. కరోనా కష్టకాలంలో కూడా ప్రజలకు ఇబ్బందులు లేకుండా వారికి అండగా ప్రభుత్వం ఉందన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేశామని, తొలి దశ నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. వివిధ గ్రామాల్లో సైతం రక్షిత తాగునీటి సరఫరాకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. నాడు-నేడు పథకం ద్వారా స్కూళ్లు, ఆస్పత్రులు అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మర్రిగుంట పంచాయతీలో పలువురు కాలనీలు, డ్రైనేజీలు కావాలని కోరడంతో త్వరలో సమస్యలను తీరుస్తామని రాజారెడ్డి వారికి హామీ ఇచ్చారు. అనంతరం జెడ్పీ పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన నా భూమి- నాదేశం, నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ హుస్సేన్, ఎంపీడీఓ బ్రహ్మయ్య, జెడ్పీటీసీ ఎల్లావుల వెంకట్రావు, ఎంపీపీ బోడ్డు అనురాధ, సర్పంచ్ దార్ల గోపి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిమ్మిలి రాజేంద్ర ప్రసాద్, మాజీ కన్వీనర్‌లు కర్తం శ్రీనివాసులరెడ్డి, యారవ నరసింహరావు, నాయకులు చిమ్మిలి రవీంద్ర, వీరెళ్ల చంద్రయ్య, చిత్తాబత్తిన రామమూర్తి, పిన్నిక కొండయ్య, పొందూరి తిరుపతయ్య, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు గాజుల ఖాజుద్దీన్, గుడవళ్లూరు మాజీ సొసైటీ అధ్యక్షుడు గోరంట్ల నరసింహం, గానుగపెంట ఎంపీటీసీ బంకా మాల్యాద్రి, సర్పంచ్ మల్లికార్జున, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'థాంక్యూ సీఎం సార్...'

కావలి: పట్టణంలోని 1,567 పొదుపు గ్రూపుల్లో సభ్యులైన 16,114 మంది మహిళలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాల్గో విడతగా వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.2.53 కోట్లు మంజూరు చేశారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి శుక్రవారం సమక్షంలో పొదుపు మహిళలు 'థాంక్యూ సీఎం సార్...' అంటూ నినాదాలు చేశారు. అమలాపురంలో ముఖ్యమంత్రి బటన్ నొక్కి పొదుపు మహిళలకు వైఎస్సార్ సున్నా వడ్డీ నిధులు విడుదల చేయగానే, పట్టణంలోని పొదుపు మహిళలకు ఎమ్మెల్యే వద్దకు చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువతో స్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి మెప్మా అధికారిణి భారతి, సీఓలు



ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో థాంక్యూ సీఎం అంటూ నినాదాలు చేస్తున్న మహిళలు

ఝాన్సీ, కొండయ్య, అరుణ, సునీత, వైఎస్సార్‌సీపీ మహిళా నాయకులు నెల్లూరు సీతారావమ్మ, పానుగోటి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందిస్తా

- మాజీ జెడ్పీటీసీ తుంగా

సంగం: ప్రతి ఏడాది మండలంలోని తరుణవాయి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన ముగ్గురు విద్యార్థులకు తనవంతుగా నగదు ప్రోత్సాహకాలు అందిస్తానని సంగం మండల మాజీ జెడ్పీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు తుంగా ఇందూదర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తరుణవాయి ఉన్నత పాఠశాల ఆవరణలో భూమి నా దేశం, వీరులకు వందనం, నేల తల్లికి నమస్కారం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ తమవంతు ప్రతి ఏడాది 10వ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన వారికి రూ.25 వేలు, ద్వితీయ స్థానానికి రూ.15 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన వారికి రూ.10 వేలు నగదు ప్రోత్సాహక బహుమతి అందజేస్తానని హామీ ఇచ్చారు. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.



మొక్కను నాటుతున్న ఇందూదర్‌రెడ్డి, ఉపాధ్యాయులు

విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ఇందూదర్‌రెడ్డి, తుంగా దయాకర్‌రెడ్డిలను శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శైలజ, ఉపాధ్యాయులు కృష్ణ పాల్గొన్నారు.

జలాశయం క్రస్ట్‌గేట్లకు మరమ్మతులు

ఉదయగిరి: మండలంలోని పొన్నెబోయిన చెంచురామయ్య గండిపాళెం జలాశయం క్రస్ట్ గేట్లకు శుక్రవారం ఆత్మకూరు జలవనరులశాఖ ఈఈ వెంకటేశ్వర్లు, ఏఈ చంద్రమౌళి పర్యవేక్షణలో సిబ్బంది మరమ్మతు పనులు చేపట్టారు. వారు మాట్లాడుతూ మూడున్నరేళ్లుగా జలాశయానికి సంబంధించిన 3, 4 క్రస్ట్‌గేట్లు మరమ్మతులకు గురై నీటి విడుదల విషయంలో సిబ్బంది ఇబ్బంది పడుతుండే వారన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రానున్న వర్షాలను దృష్టిలో ఉంచుకుని క్రస్ట్‌గేట్లకు మరమ్మతులు చేయడంతో పాటు మోటార్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రధాన కట్టపై పెరిగిన కంపచెట్లు ఇటీవల తొలగించామన్నారు. జలాశయం పరిధిలో వివిధ రకాల పనుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. నిధులు మంజూరు కాగానే పనులు చేపడతామన్నారు.



మరమ్మతు పనులు పరిశీలిస్తున్న అధికారులు

భూఆక్రమణలను అడ్డుకోవాలని వినతి

ఆత్మకూరురూరల్ (మర్రిపాడు): మర్రిపాడు మండలం పొంగూరులో దళితుల భూములను కొందరు గ్రామస్తులు ఆక్రమించుకుంటున్నారని అడ్డుకోవాలని గ్రామానికి చెందిన పలువురు మహిళలు, రైతులు శుక్రవారం మర్రిపాడు తహసీల్దారు ఆనందరావును కలిసి వినతి పత్రం అందజేశారు. గత 15 ఏళ్లుగా తమ సాగులో ఉన్న భూములు తమకు తెలియకుండానే కొందరు వ్యక్తులు ట్రాక్టర్లు తీసుకెళ్లి రాత్రి వేళల్లో సేద్యం చేశారన్నారు. ఈ విషయమై గతంలో కూడా ఆత్మకూరు ఆర్డీఓకు వినతి పత్రం అందజేయగా అప్పట్లో అధికారులు గ్రామానికి వచ్చి దళితుల భూముల్లోకి ఎవరు చేరకుండా ఆదేశాలు జారీ చేశారన్నారు. తదనంతర కాలంలో కొందరు వ్యక్తులు దొంగ పట్టాలు సృష్టించి తమ భూములు కాజేయాలని చూస్తున్నారన్నారు. తహసీల్దారు ఆనందరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో విచారించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



మాట్లాడుతున్న పొంగూరు రైతులు, మహిళలు

పక్కాగా భూసర్వే నిర్వహణ

- ఆర్డీఓ కరుణకుమారి

ఉదయగిరి: గ్రామాల్లో జరుగుతున్న భూముల రీసర్వే ప్రక్రియ క్షేత్రస్థాయిలో పక్కాగా చేపట్టాలని ఆత్మకూరు ఆర్డీఓ కరుణకుమారి తెలిపారు. ఆమె శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలంలో జరుగుతున్న రీసర్వేపై సిబ్బందితో సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ ఆత్మకూరు డివిజన్ పరిధిలో చేజర్ల, అనంతసాగరం, ఉదయగిరి మండలాల్లో రీసర్వే జరుగుతోందన్నారు. ఉదయగిరి మండలం గుడినరవ రెవెన్యూలో రీసర్వే పూర్తి చేసి రైతులకు భూసంరక్షక కార్డులు పంపిణీ చేశామన్నారు. అనంతరం కార్యాలయంలో రికార్డులు పరిశీలించి సిబ్బందికి సూచనలందించారు. మండలంలోని శకునాలపల్లి సచివాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. సచివాలయ ఆవరణలో మొక్కలు నాటారు. సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వరరెడ్డి ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జగదీష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.



సచివాలయ ఆవరణలో మొక్కలు నాటుతున్న ఆర్డీఓ కరుణకుమారి

క్రమశిక్షణ, సమన్వయం అవసరం



పోలీసులకు సూచనలు ఇస్తున్న సీఐ రవినాయక్

సంగం: పోలీస్ సిబ్బందిలో క్రమశిక్షణ, సమన్వయం అవసరమని సీఐ రవినాయక్ తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో పోలీస్ సిబ్బంది పరేడ్ నిర్వహించి సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంగం, ఏఎస్‌పేట, చేజర్ల ఎస్సైలు నాగార్జునరెడ్డి, నరేష్, మరిదినాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తికి గాయాలు

బిట్రగుంట: బోగోలు మండలం కప్పరాళ్లతిప్ప సమీపంలో లారీ ఢీకొని వ్యక్తికి గాయాలైన ఘటన శుక్రవారం జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు బోగోలుకు చెందిన సురేష్ కడనూతలలోని ఆర్ఎస్సార్ ఇంజినీరింగ్ కళాశాలలో సెక్యూరిటీ గార్డ్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఉదయాన్నే విధులకు హాజరయ్యేందుకు ద్విచక్ర వాహనంపై కళాశాలకు వెళుతుండగా వేగంగా వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సురేష్‌కు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనంలో బాధితుడిని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

రైల్వేగేటు తగిలి వ్యక్తికి తీవ్రగాయాలు

బిట్రగుంట: బోగోలు ప్రధాన కూడలిలోని 144వ నంబరు రైల్వే ఎల్‌సీ గేటు తగిలి వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. జక్కేపల్లిగూడూరు పంచాయతీ కమ్మపాళెంకు చెందిన పులిందల దేవకుమార్ బోగోలు నుంచి కమ్మపాళెం వెళ్లేందుకు రైల్వేగేటు దాటుతుండగా ప్రమాదానికి గురయ్యాడు. అప్పటికే రైల్వేగేటు మూస్తుండగా ద్విచక్ర వాహనంపై హడావుడిగా గేటు దాటేందుకు ప్రయత్నిస్తుండగా ప్రమాదవశాత్తు గేటు తలకు తగలడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108 వాహనంలో కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. తలకు తీవ్రగాయం కావడంతో బాధితుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లుగా తెలిసింది. ఈ ఘటన కారణంగా రైల్వేగేటు మరమ్మతులకు గురికావడంతో రైల్వే అధికారులు హుటావుటిన మరమ్మతులు చేపట్టారు. పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

విద్యుత్ ఉద్యోగుల ధర్నా

ఆత్మకూరు: విద్యుత్ ఉద్యోగ సంఘాల రాష్ట్ర జేఏసీ నాయకులు ప్రభుత్వంతో సరైన ఒప్పందం చేసుకోలేదని జరిగిన ఒప్పందం మేరకు ఉద్యోగులకు నష్టం జరగనుందని విద్యుత్ శాఖ ఆత్మకూరు డివిజన్ కార్యాలయం ఎదుట స్ట్రగుల్ జేఏసీ శుక్రవారంధర్నా నిర్వహించింది. సీఐటీయూతో పాటు పలు విద్యుత్ సంఘాల కార్మికులు, ఉద్యోగులు మాట్లాడుతూ 17వ తేదీ విజయవాడలో విద్యుత్ సౌధ ఎదుట ధర్నా నిర్వహించేందుకు రాష్ట్రంలోని విద్యుత్ ఉద్యోగులు సమాయత్తం కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శివప్రసాద్, హజరత్తయ్య పాల్గొన్నారు.

నిందితుడి అరెస్ట్

కావలి: మండలంలోని రామచంద్రాపురంలోని తిరుపతమ్మ ఆలయంలో ఈ నెల 9న తాళాలు పగులగొట్టి హుండీలోని రూ.10 వేల చోరీ చేసిన ఘటనలో నిందితుడైన ఆత్మకూరుకు చెందిన ఈగ సుబ్బరాయుడిని అరెస్ట్ చేసినట్లు కావలి రూరల్ ఎస్సై సుమన్ శుక్రవారం తెలిపారు. నిందితుడి మద్దూరుపాడు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా చోరీ చేసిన విషయం అంగీకరించినట్లు తెలిపారు.

'స్థానిక'ం వైఎస్సార్‌సీపీ కైవశం

- ఐదు మండలాల్లో ఒక సర్పంచ్, 11 వార్డు స్థానాలకు ఎన్నికలు
- పోటీ లేకపోవడంతో అన్ని స్థానాల్లో వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు ఏకగ్రీవం

ఆత్మకూరు: ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆరు మండలాలు ఉండగా, సంగం మినహా మిగతా ఐదు మండలాల్లో ఒక సర్పంచ్, 11 వార్డు స్థానాలకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నోటిఫికేషన్ విడుదల చేశారు. గురువారం సాయంత్రంతో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పూర్తయింది. శుక్రవారం నామినేషన్ల పరిశీలన పూర్తయింది. అయితే సర్పంచ్, వార్డు స్థానాల్లో ఒక్కొక్క నామినేషన్ దాఖలు కావడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం చెర్లోయడవల్లి సర్పంచ్ స్థానానికి చేరెడ్డి ప్రభావతి ఏకగ్రీవంగా ఎన్నికంగా ఎన్నికయ్యారు. మహిమలూరు పంచాయతీలో 7వ వార్డు మెంబర్‌గా మోరంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, అనంతసాగరం మండలం మినగల్లు పంచాయతీలో 8వ వార్డు మెంబర్‌గా గొరిసిపాటి అశోక్, చేజర్ల మండలం మాముడూరు పంచాయతీలో 1వ వార్డు మెంబర్‌గా కరేటి సుశీలమ్మ, పాతపాడు పంచాయతీలో 3వ వార్డు మెంబర్‌గా షేక్ బాబాసాహెబ్, కోటితీర్థం పంచాయతీలో 8వ వార్డు మెంబరుగా నూలు మంగమ్మ, అనుమసముద్రంపేట మండలం చిరమన పంచాయతీలో 3వ వార్డు మెంబర్‌గా కొప్పోలు వెంకటేశ్వర్లు, వేల్పులగుంట 2, 3 వార్డు మెంబర్లుగా మండవ లక్ష్మి, గోళ్ల పెదవీరయ్య, జమ్మవరం పంచాయతీలో 10వ వార్డు మెంబర్‌గా కప్పల రాధ, మర్రిపాడు మండలం పడమటినాయుడుపల్లి పంచాయతీ 3వ వార్డు మెంబర్‌గా పడతల వినోద్, పొంగూరుకండ్రిక పంచాయతీ 1వ వార్డు మెంబర్‌గా కొమ్మి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆయా మండలాలు, పంచాయతీలకు చెందిన స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో ప్రత్యేకంగా సమావేశమై అన్ని స్థానాల్లో సమర్థులైన అభ్యర్థులను బరిలో నిలిపారు. దీంతో వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థులకు పోటీగా ఎవరూ నామినేషన్లు దాఖలు చేయకపోవడంతో ఏకగ్రీవంగా ఎంపికయ్యేందుకు మార్గం సుగమం అయింది.

అధికారులు ప్రజలు అందుబాటులో ఉండాలి

వరికుంటపాడు: అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని ఎంపీపీ గవదగట్ల వెంకటలక్ష్మమ్మ అన్నారు. శుక్రవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలం అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ విజయభాస్కర్‌రావు, తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటలక్ష్మమ్మ

ఏపీ ఎన్జీఓ మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

చేజర్ల (సోమశిల): ఈ నెల 21, 22 తేదీల్లో విజయవాడలో జరిగే ఏపీ ఎన్జీఓ రాష్ట్ర మహా సభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. శుక్రవారం అనంతసాగరం మండలంలోని సోమశిల ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ క్యాంపు కార్యాలయంలో ఈఈ బొమ్మరెడ్డి దశరథ రామిరెడ్డి పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ ఏపీ ఎన్జీఓ ప్రధాన కార్యదర్శి బల్లి చంద్రశేఖర్, నాయకులు కే ఉత్తయ్య, మహేశ్వరయ్య, నరసింహ, కే శ్రీనివాసులు, సాయి, ప్రసాద్ రావు, కేశవకుమార్, మధుసూదన్ పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న సంఘ నాయకులు

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

ఉదయగిరి: విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈ నెల 21, 22 తేదీల్లో జరిగే ఏపీఎన్జీఓ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని తాలూకా ఎన్జీఓ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మతట్టు శ్రీహరి, షేక్ రియాజ్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రచారం చేపట్టారు. ఉద్యోగులతో కలిసి వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ తొలి రోజు సమావేశానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొంటారన్నారు. ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్లు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆత్మకూరు: ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సబ్ స్టేషన్ల మరమ్మతులు, నూతన విద్యుత్ తీగల ఏర్పాటు, తదితర పనుల రీత్యా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ లావణ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ప్రజలు సహకరించాలని ఆమె కోరారు.

అల్లూరు: మండలంలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ కోత ఉంటుందని విద్యుత్‌శాఖ ఏఈ షేక్ మస్తాన్ షరీఫ్ తెలిపారు. సబ్‌స్టేషన్ మరమ్మతులు, విద్యుత్ తీగలు మరమ్మతులు, మెయింటెనెన్స్ పనుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు.

చేజర్ల(సోమశిల): అనంతసాగరం మండలం చిలకలమర్రి విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ మురళీకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

భవనాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

వరికుంటపాడు: మండలంలోని 12 గ్రామ సచివాలయాల పరిధిలో మంజూరై నిర్మిస్తున్న సచివాలయ, రైతుభరోసా కేంద్ర, హెల్త్ క్లినిక్ సెంటర్ల భవన నిర్మాణ పనులను కాంట్రాక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఏఈ వి.నందకిషోర్ సూచించారు. ఆయన శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 12 సచివాలయాల పరిధిలో 35 భవనాలు మంజూరయ్యాయన్నారు. మొదటి విడతలో ప్రారంభించిన 19 భవన నిర్మాణ పనులను సెప్టెంబర్ 15 లోపు పూర్తి చేసి అందించాలన్నారు. కొన్ని ఇప్పటికే పూర్తి కాగా, మరి కొన్ని వివిధ దశల్లో ఉన్నాయన్నారు.